MAY 2024 **U/ID 30778/ULB1A**

Time : Three hours Maximum : 75 marks

PART A — (10 × 2 = 20 marks)

I. క్రింది వాటిలో పదింటికి 30 పదాల్లో సమాధానాలు రాయండి.

1. హరిభక్తి గురించి ప్రహ్లాదుడు తండ్రితో ఏమన్నాడు.

2. సభామండపంలో అర్జునుని చూసి బ్రాహ్మణులు ఏం అనుకున్నారు?

3. ప్రహ్లాదుడు వృత్తాంతాన్ని విని ధర్మరాజు నారదునితో ఏమని దుఃఖించాడు?

4. ద్రుపదుని పాత్రను పరిచయం చేయండి.

5. స్వయంవరానికి వెళ్ళిన కొడుకులు కోసం కుంతి ఏమని దుఃఖించింది?

6. ధర్మరాజు అర్జునునితో ద్రౌపది గురించి ఏమని అన్నాడు?

7. ద్రౌపది స్వయంవరంలో ఏయే రాజులు వచ్చారు?

8. కర్ణుడు యుద్ధంలో అర్జునునితో ఏమని పల్కెను?

9. రాక్షసుల గురువు ఎవరు?

10. హిరణ్యకశిపుడు ప్రహ్లాదునితో విష్ణువు గురించి ఏమని పలికాడు?

11. చండామార్కుడు ప్రహ్లాదునికి ఏమని బోధించాడు?

12. కమలాక్షుడు అంటే ఎవరు?

PART B — ($5 \times 5 = 25$ marks)

II. క్రింది వాటిలో అయిదింటికి సందర్భ సహిత వ్యాఖ్యలు రాయండి.

13. అన్యుడిట్లు మొనయం గలడే.

14. నరుమీద పుష్ప వృష్టియు గురిసెన్

15. కొందరు రాజులేగిరి నిజక్ష్మా మార్గముల్ చూచుచున్

16. జడత లేకయు నుండును జడుని భంగి

17. వస్తు దృష్టి జేసివాంఛయిడడు

18. తండ్రి వెగులుం బొందింప నెట్లోర్చెనో !

19. వైరి విభూషణ ! వంశదూషణా !

PART C — ($3 \times 10 = 30$ marks)

III. ఈ క్రింది వాటిలో మూడింటికి 500 పదాల్లో వ్యాసరూప సమాధానాలు రాయండి. 24 వ ప్రశ్న తప్పనిసరి.

20. ద్రౌపది స్వయంవరం వృత్తాంతాన్ని విశ్లేషించండి.

21. హిరణ్యకశిపుడు మరణించుటకు గల కారణాలు విశదీకరించండి.

22. అర్జునుని విలువిద్య నైపుణ్యాన్ని విపులీకరించండి.

23. ప్రహ్లాదుడికి హరిభక్తి పట్ల వాత్సల్యం ఎట్టిదో చర్చించండి.

24. (a) క్రింది వాటిలో ఒకదానికి సంధికార్యం రాయండి. (3)

(i) అమితోత్సాహుడు

(ii) దేవాలయం

(b) క్రింది వాటిలో ఒకదానికి విగ్రహవాక్యం రాసి సమాసాన్ని గుర్తించండి. (3)

(i) చరాచరములు

(ii) వందనార్చనములు

(c) క్రింది వాటిలో ఒక పద్య పాదానికి గణవిభజన చేసి ఏ పద్యమో గుర్తించండి. (4)

(i) యువతి బరిగ్రహించున నియుందలచెన్
హృదయంబు లోపలన్

(ii) పానీయంబలుద్రావుచున్ గుడుచుచున్
భాషించుచున్ హాసలి

———————